క్లుప్తంగా

స్వచ్ఛ గ్రామానికి చేయి కలపండి..


కె.వెంకటాపురంలో పూడిక తీస్తున్న గ్రీన్ అంబాసిడర్

కోటవురట్ల : స్వచ్ఛ గ్రామం కోసం ప్రతి ఒక్కరూ తోడ్పడాలని సర్పంచ్ పైల శ్రీదేవి మంగా ఇందిర భవానీ కోరారు. కె.వెంకటాపురంలో శనివారం పారిశుధ్యం డ్రైవ్ నిర్వహించారు. పలు వార్డుల్లో డ్రైనేజీలలో పూడిక తీశారు. వీధులను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లారు.

ఘనంగా టెన్త్ విద్యార్థుల వీడ్కోలు సంబరం


గుడివాడ పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఎస్.రాయవరం : పది పరీక్షలకు వెళ్లే విద్యార్థులను మానసిక వత్తిడి నుంచి దూరం చేసేందుకు ఫేర్‌వెల్ డే నిర్వహించడం అవసరమని గుడివాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగన్నదొర అభిప్రాయపడ్డారు. పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఫేర్‌వెల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులతో కలిసి తోటి దిగువ తరగతుల విద్యార్థులు సినీ గీతాలకు నృత్యాలు చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి


పెదకలవలాపల్లిలో ధర్నా శిబిరంలో దేముడునాయుడు తదితరులు

రాంబిల్లి: పెదకలవలాపల్లిలో నేవీ ప్రహరీ గోడ నిర్మాణంతో ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి దేముడునాయుడు కోరారు. ధర్నా శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. కొండప్రాంతంలో పశువులు, మేకలు , గొర్రెలు మేపుకొంటూ జీవనం సాగిస్తున్న వారికి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావి దేముళ్లు పాల్గొన్నారు.

ముగిసిన శివరాత్రి దీక్షలు


పంచదార్లలో ఆకాశధార వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

రాంబిల్లి: మహా శివరాత్రి దీక్షలు శనివారం ముగిశాయి. మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం భక్తులు దీక్ష స్వీకరించారు. ఉపవాసాలు, జాగరణ చేసిన భక్తులు శనివారం పంచదార్ల పుణ్యక్షేత్రంలో పవిత్రమైన ఆకాశధార వద్ద పుణ్యస్నానాలు ఆచరించి ఉమా ధర్మలింగేశ్వరస్వామిని దర్శించుకొని దీక్షలను విరమించారు.

ఘనంగా పోతురాజుబాబు పండగ


పోతురాజుబాబు సన్నిధిలో భక్తులు

మునగపాక : మెలిపాకలో శనివారం పోతురాజుబాబు పండగ ఘనంగా జరిగింది. పోతురాజుబాబు దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయకమిటీ సభ్యులు తగు చర్యలు తీసుకున్నారు. పలు పార్టీల నేతలు పోతురాజుబాబును దర్శించుకొని పూజలు చేశారు. సర్పంచ్ విజయభాస్కరరాజు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, రామరాజు, గుంట్ల అప్పారావు, సత్యనారాయణ, గణేష్, అప్పారావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
7331100207, 7997958344

నూకతాత పండగ చూతము రారండి

- రాజయ్యపేటలో ఘనంగా ఏర్పాట్లు
- ప్రారంభమైనజాతర , తిరునాళ్లు
- పెద్ద ఎత్తున తరలి వస్తున్న భక్తజనం
- జంతుబలి నిషేధం
- వింత ఆచారంతో మొక్కుబడులు


రాజయ్యపేటలోనిర్మించిన నూకతాత ఆలయం

నక్కపల్లి: మత్స్యకారుల ఆరాధ్య దైవం,గ్రామీణ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన రాజయ్యపేట నూకతాత పండగ ఆదివారం ఘనంగా జరగనుంది. దీనికి సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతి ఏటా ఈ పండగను శివరాత్రి పురస్కరించుకుని మత్స్యకారులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. శనివారం సాయంత్రం నుంచి భారీ స్థాయిలో తిరునాళ్ల ప్రారంభమయ్యాయి తీరప్రాంతంలో అత్యంత ఘనంగా జరిగే పండగ కావడంతో మత్స్యకారుల తోపాటు, ఇతర సామాజిక వర్గాలవారు, చుట్టుపక్కల గ్రామాలవారు వేల సంఖ్యలో తరలివస్తారు.


ఆలయంలో నూకతాత విగ్రహాలు

పూర్వీకుల నుంచి మత్స్యకారులు నూకతాతను తమ కులదైవంగా భావిస్తారు. గ్రామంలో ప్రత్యేకంగా నూకతాత ఆలయాన్ని నిర్మించి విగ్రహాలను ఏర్పాటు చేశారు.
శివరాత్రి అమావాస్య (ఆదివార) నాడు నూకతాత విగ్రహాలను సముద్రస్నానానికి తీసుకువెళతారు. స్నానం అనంతరం విగ్రహాలను పూజారులు ఆలయానికి తీసుకువస్తున్న సమయంలో రోడ్డు పై వందలాదిమంది మత్స్యకారులు పడుకుంటారు. పడుకున్న మత్స్యకారులపై పూజారులు దాటుకుంటూ వెళతారు. ఇలా వెళితే తమ కష్టాలు గట్టెక్కి కోరిన కోర్కెలు తీరుతాయినేది భక్తుల విశ్వాసం. తమ కష్టాలు తొలగిపోయి అనుకున్న పనులు జరిగితే నూకతాత పండగ రోజు రోడ్డుపై పడుకొని మెక్కులు చెల్లించుకుంటామని గ్రామస్తులు చెప్పారు. సాధారణంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామదేవత పండగ సందర్భంగా కోళ్లు,మేకలు బలి ఇస్తారు. కానీ నూకతాత పండక్కి మాత్రం జంతుబలి నిషేధం. ఈ పండగ నాడు నెత్తురు కనబడతే నూకతాత ఆగ్రహం చెందుతాడని గ్రామస్తులు తెలిపారు. కేవలం పండ్లు,శనగపప్పు మాత్రమే నైవేద్యంగా సమర్పిస్తామని మత్స్యకారులు తెలిపారు. ఏడాదికోకమారు జరిగే ఈ పండక్కి


రోడ్డుపై పడుకున్న భక్తులపై నుంచి దాటుకుంటూ వెళ్తున్న పూజారి (ఫైల్)

ఉద్యోగ, వ్యాపార, వృత్తి రీత్యా ఇతర ప్రాంతాలలో స్థిరపడిన వారు, చేపలవేటకోసం పూరీ, పరదీప్, శ్రీశైలం, నాగార్జున సాగర్, నందికొండ, మచిలీపట్నం, కాకినాడ, వంటి ప్రాంతాలకు తాత్కాలికంగా వలస వెళ్లిన వారు రాజయ్యపేట చేరుకుంటారు. బంధువులు, స్నేహితులు రాకతో మత్స్యకారుల ఇళ్లన్నీ సందడిగా ఉంటాయి. దీంతో గ్రామస్తులు పలు సాంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఆకట్టుకునే విద్యుదలంకరణ

భారీ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేస్తున్నారు. వేలాది రూపాయల విలువైన బాణా సంచా కాల్చడం ఈ పండగలో మరోప్రత్యేకత. శనివారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం వరకు గ్రామంలో తిరునాళ్లు,పండగ సందడి నెలకొంటుంది. ఈ సందర్భంగా డాన్స్ బేబీ డాన్స్,మంగమ్మ కథ, వినాయక బుర్రకథ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నక్కపల్లి సీఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉపవాస దీక్షలతో శివారాధన


శివాలయాల్లో పూజలు చేస్తున్న భక్తులు

- భక్తులతో శివాలయాలు కిటకిట

యలమంచిలి : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు అందరూ శివాలయాలకు రెండో రోజు శనివారం శివాలయాలకు వెళ్లి భక్తి శ్రద్ధలతో పూజలు


శివునికి అభిషేకం చేస్తున్న భక్తులు

చేశారు. శనివారం తెల్లవారుజాము నుంచి శివరాత్రి జాగరణ చేసిన భక్తులు సముద్ర, నదీ స్నానాలు ఆచరించి శైవ క్షేత్రాలకు భక్తులు తరలివెళ్లి రుద్రాభిషేకాల్లో పాల్గొని శివుడిని స్మరించుకొని ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. యలమంచిలి మండలంలో సోమలింగపాలెం సోమేశ్వరస్వామి, ఏటికొప్పాకలో శ్రీకాత్యాయని సమేత ఓంకారేశ్వరస్వామి ఆలయం, కొత్తపాలెంలో కాశీ విశ్వేశ్వరసామి ఆలయం, ద్వారకానగర్‌లో త్రిమూర్తులస్వామి ఆలయం, కొత్తపేట రామలింగేశ్వరస్వామి ఆలయం యలమంచిలి సైతారుపేట బైపాస్ రోడ్డులో ఉన్న సోమస్కంధస్వామి వారి ఆలయం వద్ద శివునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తులతో పోటెత్తిన ఆలయాలు..

కోటవురట్ల : మహాశివరాత్రి జాగరణ చేసిన భక్తులతో ఆలయాలు పోటెత్తాయి. సమీప వరాహనదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసి ఉపవాస దీక్షలను విరమించారు. మండల కేంద్రంలోని శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం, కై లాసపట్నంలోని శ్రీరాజగోపాలస్వామి ఆలయం, యండపల్లి శివారు శ్రీ ఆత్మలింగేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మునగపాక : ప్రతి ఒక్కరూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని మునగపాక ఎస్‌ఐ పి.ప్రసాదరావు కోరారు.మండలంలోని తోటాడ, సిరసపల్లి, వాడ్రాపల్లి, నాగవరం, తిమ్మరాజుపేట, అరబుపాలెం, ఒంపోలు, గంగాదేవిపేట గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి శనివారం కవాతు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలన్నారు. అలాగే పోలీసులకు సహకరిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు.కార్యక్రమంలో కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

యలమంచిలిలో వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడాలి


మెలిపాకలో రాజన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


మెలిపాకలో ప్రచారం చేస్తున్న నాయకులు

మునగపాక : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడాలని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి పేర్కొన్నారు. మెలిపాకలో శనివారం మహానేత రాజన్న విగ్రహం ఆవరణలో ఏర్పాటు చేసిన స్టీల్ స్ట్రక్చర్‌ను ప్రారంభించారు. రాజన్న విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జయలక్ష్మి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. టీడీపీ, జనసేన కూటమికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ విజయం కోసం శ్రమించాలన్నారు. ఎమ్మెల్యేగా రమణమూర్తి రాజును గెలిపించాలన్నారు. సర్పంచ్ విజయభాస్కరరాజు, పార్టీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్, పార్టీ నేతలు రామరాజు, గుంట్ల అప్పారావు, వార్డు సభ్యులు సత్యనారాయణ, ఆనంద్, తాతారావు, సూర్యనారాయణ, ఉమాశంకర్ పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహించాలి


కళాకారులను సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు


ఆకట్టుకున్న శివలింగం ఆకారం

మునగపాక : కళాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు కోరారు. మహాశివ రాత్రి సందర్భంగా భీమేశ్వర పాలేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భరతనాట్యం కళాకారులను శుక్రవారం రాత్రి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అచ్చియ్యనాయుడు మాట్లాడుతూ తమలో ఉన్న కళలను వెలికి తీసేందుకు ఇటువంటి ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. వేదపండితులు వెలవలపల్లి కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, పెంటకోట శ్రీనివాసరావు, స్వాతి పాల్గొన్నారు. సాంబశివుని ఆలయ ప్రాంగణంలో దీపాలతో అలంకరించిన శివలింగం ఆకారం ఆకట్టుకుంది.

డెయిరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


పాడి రైతులకు బెడ్‌షీట్లు అందజేస్తున్న సర్పంచ్ నూకరాజు

మునగపాక : విశాఖ డెయిరీ సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు కోరారు. విశాఖ డెయిరీ సమకూర్చిన బెడ్ షీట్లను ఆయన శనివారం పాడి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ సేవలందిస్తున్నారు. డెయిరీ సేవలను వినియోగించుకోవాలని, నాణ్యమైన పాలను సరఫరా చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని అన్నారు. డెయిరీ సూపర్‌వైజర్ ఆది అప్పారావు, పాలసంఘ అధ్యక్షుడు రమణబాబు, వేతన కార్యదర్శి చంద్రపాటి లోకేష్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల విజేత గాజువాక జట్టు

అనకాపల్లి: పట్టణంలోని గవరపాలెం దిబ్బవీధి కొబ్బరితోటలో మహాశివరాత్రి సందర్భంగా రెండు రోజుల పాటు నిర్వహించిన ఉత్తరాంధ్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని గాజువాక, ద్వితీయ స్థానాన్ని ఆదిరెడ్డిపాలెం జట్లు సాధించాయి. మూడు, నాలుగు స్థానాల్లో అనకాపల్లి, గుల్లేపల్లి జట్లు నిలిచాయి. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.15000, ద్వితీయ బహుమతిగా రూ.10,000, తృతీయ బహుమతిగా రూ.6000, నాలుగో బహుమతిగా రూ.4000లను నిర్వాహకులు ఎల్లపు గోవింద, బుద్ధ శివ, పీలా రమణరావు, భీమరశెట్టి లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు గోవింద్‌ను అనకాపల్లి వాలీబాల్ అసోసియేషన్ తరఫున ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరీ వ్యాయామశాల అధ్యక్షుడు కొణతాల అప్పలనాయుడు, క్రీడాకారులకు వ్యక్తిగత బహుమతులను అందజేశారు. కాండ్రేగుల జగన్నాధరావు, జార్జ్‌క్లబ్ కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, పోటీల నిర్వాహకులు విల్లూరి ప్రసాద్, పెంటకోట చిన్న, దాడి ఈశ్వరరావు, భీశెట్టి శ్రీనివాసరావు, రాపేటి సీతారాం, రిఫరీలు మోహన్‌రావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

నారాయుడుపాలెంలో అగ్ని ప్రమాదం


కాలిబూడిదైన ఇంటిని పరిశీలిస్తున్న ఆర్‌ఐ కిషోర్

- పూరిళ్లతో పాటు పశువుల పాక దగ్ధం
- రూ.4లక్షల మేర ఆస్తినష్టం

మునగపాక : నారాయుడుపాలెంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో రూ.4 లక్షల మేర ఆస్తి ష్టం సంభవించినట్టు అంచనా వేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. నారాయుడుపాలెం గ్రామానికి చెందిన యలమంచిలి రవితేజ, సన్యాసమ్మలు కూలిపని చేసుకొని కుటుంబ పోషణ సాగిస్తున్నారు. శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో విద్యుత్


అగ్నికి ఆహుతైన పూరిల్లు

షాక్ కారణంగా పూరిల్లు దగ్ధమైంది. ఈ సంఘటనలో రూ.లక్షా 50వేల మేర నగదు, బంగారు ఆభరణాలు, స్టౌ, బట్టలు, బీరువా తదితర సామాగ్రి కాలిపోయింది. సుమారు రూ.4 లక్షలకు పైగా ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని అంచనా వేస్తున్నారు. పక్కనే ఉన్న కొయ్య అప్పారావు పశువుల పాక కూడా కాలిపోయింది. బాధితులు తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న సర్పంచ్ కోరుకొండ వెంకట్, ఆర్‌ఐ కిషోర్‌లు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

పుణ్య స్నానాలతో భక్తుల పులకింత


పెంటకోట తీరంలో పోలీసుల బందోబస్తు


పాల్మన్‌పేట తీరంలో భక్తుల సముద్ర స్నానాలు


వెంకటనగరం తీరంలో సందడి

పాయకరావుపేట : మహాశివరాత్రి, శివరాత్రి అమావాస్య సందర్భంగా పెంటకోట, వెంకటనగరం, పాల్మన్‌పేట, పెద్దూరు రత్నయ్యమ్మపేట తదితర తీర ప్రాంతాల్లో శనివారం భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. తుని, కోటనందూరు, పాయకరావుపేట మండలాల నుంచి ట్రక్టర్లు, కార్లు, ఆటోల్లో పెద్ద సంఖ్యలో జనం తరలివెళ్లారు. ఆయా తీర ప్రాంతాల్లో మెరైన్ పోలీసు సీఐ డి.వి.జె రమేష్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు సముద్రంలోనికి వెళ్లకుండా పోలీసులు హెచ్చరికలు చేశారు. అలాగే సీఐ పి.అప్పలరాజు భక్తులకు ఇబ్బందులు కలగకుండా సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు తెలియజేశారు.

ఎస్.రాయవరం : మహా శివరాత్రి వేడుక పురస్కరించుకుని శివజాగరణ చేసిన భక్తులు శనివారం రేవుపోలవరం తీరంలో మరోమారు సముద్ర స్నానాలు చేశారు. ప్రతి ఏడాది జాగరణ చేసే భక్తులు జాగరణకు ముందుకు ఒకమారు, పూర్తయిన తరువాత మరో మారు సముద్ర స్నానాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని చెబుతున్నారు.

అచ్యుతాపురం : శివరాత్రి జాగరణ పూర్తి కావడంతో రాత్రంతా శివధ్యానంలో ఉన్న భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు.ఈ మేరకు శనివారం తెల్లవారు జాము నుంచే మండలంలోని పూడిమడక, తంతడి సముద్ర తీరాలు కిటకిటలాడాయి. సముద్రంలో స్నానాలు చేసి శివరాత్రి ఉపవాస దీక్షలను విరమించారు. కాగా శుక్రవారం రాత్రి మండలంలోని పూడమడక, నునపర్తి, ఆవసోమవరం, అచ్యుతాపురం, ఎంజేపురం, హరిపాలెం, పెదపాడు, దోసూరుతో పాటు పలు శివాలయాల్లో అభిషేకం నిర్వహించారు.


తంతడి తీరంలో కేరింతలు


రేవుపోలవరంలో సంబరంలా..

ఘనంగా శూలాల మహోత్సవం


పూజల అనంతరం శివ లింగం అలంకరణ

కశింకోట: మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రం కశింకోటలో శుక్రవారం రాత్రి సాంబ శివుని శూలాల మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మహిళలు కూడా శూలాలు ధరించి ఊరేగింపులో పాల్గొన్నారు. స్థానిక కుమ్మరి వీధిలో గల సాంబశివుని ఆలయం నుంచి సుమారు 15 మంది భక్తులు గంప శూలాలు, సాంబ శివుని శూలం, బుగ్గ శూలాలు ధరించి డప్పులు, ప్రభ


కశింకోట శివాలయంలో నిర్వహిస్తున్న లింగోద్భవ పూజలు

లతో ఊరేగింపు ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రధాన వీధుల మీదుగా ఉత్సవ ఊరేగింపు సాగింది. ఉమా,సాంబ శివుని ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. సాంబశివుని ఆలయం వరకు ఊరేగింపు సాగింది. మహాశివరాత్రి ఉత్సవంలో భాగంగా స్థానిక శివాలయంలో అర్ధరాత్రి లింగోద్భవ పూజలను అర్చకులు వి. చిదంబరం, వి. కృష్ణల ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహించి శివ లింగాన్ని అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పోటీపడి స్వామిని దర్శించుకున్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు సహకారంతో నేపాల్ నుంచి రప్పించిన వేలాది రుద్రాక్షలతో రుద్రాభిషేకం జరిపారు. రుద్రాక్షలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు వీక్షించేందుకు ఎల్‌ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు.


శూలాలు ధరించి మహిళల ఊరేగింపు

భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి పూజలు


ఏకాహంలో పాల్గొన్న భక్తులు

అనకాపల్లి: గౌరీ పంచాయతన దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారికి ఆభరణాలతో అలంకరణ, రాత్రి నుంచి ఉదయం వరకు ఓం నమః శివాయ పంచాక్షరి నామంతో అర్ధ ఏకాహం నిర్వహించారు. తోడపెద్ద సేవ భక్తులను ఆకట్టుకుంది. స్వామివారిని పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరీ పంచాయతన దేవస్థానం అధ్యక్షులు కె.సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, గీతా మహిళా మండలి, సత్తెమ్మతల్లి దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాయకరావుపేట డివిజన్ :
9951602901
Office mail : sakshiadvtvsp@gmail.com